శ్రీ పొట్టిశ్రీరాముల నెల్లూరు
వార్త



# యువగళానికి రెండేళ్లు అభివృద్ధి దిశగా అడుగులు



**నెల్లూరు రూరల్, జనవరి 27, ప్రభాతవార్త** ఈ తరం యువతకు యవనేత, మంత్రి నారా లోకేష్ఆదర్శమన్నారు. వేమిరెడ్డి దంపతులు, యువగళం పాదయాత్ర తలపెట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిల విడుదల చేసిన ప్రకటనలో ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి శుభాకాంక్షలు తెలిపారు. గూగుల్, టిఎస్‌సి మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్ లాంటి దిగ్గజ పారిశ్రామిక సంస్థలు మన రాష్ట్రంలో 6.33 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేలా ఒప్పించి తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారని ప్రశంసించారు. ఇటు కుప్పం నుంచి అటు విశాఖపట్నం వరకు సాగిన సుదీర్ఘ పాదయాత్ర ద్వారా లోకేష్ పరిణితి చెందిన నాయకులుగా రాటు తేలారని కొనియాడారు. రాష్ట్రంలోని 97 నియోజకవర్గాలను కవర్ చేస్తూ లోకేష్ పాదయాత్ర సాగితే అందులో 90 శాసనసభ స్థానాలు అభ్యర్థులు గెలిచి కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చేందుకు దోహద పడిందన్నారు. ఓ వైపు మండుటెండలు మరో వైపు జోరు వర్షాలు లాంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని అనుకున్న లక్ష్యాన్ని సాధించిన కార్యసాధకుడని నారా లోకేష్‌ని ప్రశంసించారు. ఆంక్షలు, అరెస్టులు లాంటి నిర్బంధాలను సైతం ఎదుర్కొని 226 రోజులలో 3 వేల 132 కిలోమీటర్లు కాలి నడకన 2 వేల 97 గ్రామాల ప్రజల సాధక బాధలు వింటూ సాగిన యువగళం పాదయాత్రను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ ప్రక్షాళన యాత్రగా అభివర్ణించారు వేమిరెడ్డి దంపతులు. ప్రస్తుతం విద్యా, మరియు ఐటి శాఖ మంత్రిగా ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి కోసం లోకేష్ చేస్తున్న కృషి ఆయన పాలనా దక్షతకు అద్దం పడుతున్నాయని వేమిరెడ్డి దంపతులు యువగళం యాత్ర రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అభినందించారు.

# రహదారి భద్రత ప్రమాణాలు తప్పక పాటించాలి

## పోర్టు సీఈవో వెల్లడి



**ముత్తుకూరు, జనవరి 27, ప్రభాతవార్త** రోడ్డు భద్రత ప్రమాణాలు తప్పక పాటించి రోడ్డు ప్రమాదాలు నివారణ ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదానీ కృష్ణపట్నం పోర్ట్ సీఈవో జగదీష్ పటేల్ వెల్లడించారు. సోమవారం ఆదాని కృష్ణపట్నం పోర్ట్‌లో రోడ్డు భద్రత వారోత్సవాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు కార్మికులు ప్రమాదాలను తగ్గించడానికి మెరుగైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. 36వ జాతీయ, రహదారి భద్రతా ప్రవర్తన ఎప్పుడూ పని ప్రదేశం యొక్క నిష్క్రమణ ద్వారం వద్ద ముగియకూడదని, కానీ ఉద్యోగులు మరియు కార్మికులు వారి ఇళ్లకు చేరుకునే వరకు అది కొనసాగాలని దినివీ అన్నారు. కాబట్టి భద్రత జీవితంలో అంతర్భాగంగా మారాలి మరియు ప్రవర్తన ఆధారిత భద్రత భద్రతా నిర్వహణ వ్యవస్థలకు పునాదిగా మారాల అని ఆయన అన్నారు. రహదారి భద్రతపై వివిధ రంగాలలో అవగాహన కల్పించడానికి తిరిశిలి సెక్యూరిటీ అండ్ సేఫ్టీ బృందం ప్రచురించిన సేఫ్టీ పాకెట్ బుక్‌ను దినివీ విడుదల చేశారు. రహదారి భద్రతపై నిర్వహించిన డ్రాయింగ్ పోటీలో బాగా రాణించిన అదానీ విద్యా మందిర్, అదానీ వరల్డ్ స్కూల్ విద్యార్థులకు, ఆన్‌లైన్ క్విజ్ పోటీలో బాగా రాణించిన ఉద్యోగులు, వ్యాపార సహచరులకు జగదీష్ పటేల్ బహుమతులు పంపిణీ చేశారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజన్ బాబు, వెంకటేష్ భాస్కర్, గణేష్ శర్మ, వేణుగోపాల్, మృత్యుంజయ్ రామ్, అనురాగ్ ద్వివేది, రమేష్ బాబు, బాలాజీ, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై 29న సమావేశం

## ఫిబ్రవరిలో ప్రయోగపరీక్షల నిర్వహణ

## ఆర్ఐఓ డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు వెల్లడి



**నెల్లూరు, జనవరి27 ప్రభాతవార్త-విద్య** ఈఏడాది మార్చి నుండి నిర్వహించ తలపెట్టిన ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహపై జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆధ ్యర్యంలో ఈనెల 29న ఉదయం 11గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సామావేశం నిర్వహించనున్నారని ఇంటర్ బోర్డుప్రాంతీయ పర్యవేక్షణ అధికారి(ఆర్ఐఓ) డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. పోలీసు,రెవెన్యూ, కార్పోరేషన్,వైద్య, విద్యుత్,ఆర్టీసీ, పోస్టల్‌శాఖ తదితర శాఖల అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొంటారని, ఇప్పటికే ఆయా శాఖల అధికారులకు ఆహ్వాన పత్రికలను కూడా పంపించటం జరిగిందన్నారు. అన్నీ శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. అలాగే జిల్లాలోని అన్నీ జూనియర్ కళాశాలల నిర్వాహకులు, ప్రిన్సిపాల్స్‌తో ఫిబ్రవరి నెలలో నిర్వహించనున్న ప్రయోగపరీక్షలపై 29వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు నగరంలోని స్థానిక కేఏసీ కళాశాలలోని తన ఆర్ఐఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించటం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి1 నుండి 3 వరకు నైతిక విలువలు, మానవీయ విలువలు పర్యావరణ విద్య పై పరీక్షలు జరుగుతాయని, 5వ తేదీనుండి ఒకేషనల్ విద్యార్థులకు, 10వ తేదీ నుండి జనరల్ విద్యార్థులకు ప్రయోగపరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావే శం అనంతరం స్టేషినరీ, పుస్తకాల కొనుగోలు తదితరఅంశాలను చర్చిసా ్తమని తెలిపారు. మార్చి 1 నుండి ఇంటర్ ప్రబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయని, వీటి నిర్వహణకు అవసరమైన పరీక్షా కేంద్రాలను, పరీక్షల నిర్వహణకు అవసరమైన ముఖ్యమైన అధికారులు నియామకం తదితరఅంశాలను పూర్తిచేశామన్నారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలోని అన్నీ శాఖల అధికారులు సహకరించాలని ఆయన కోరారు.

# బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం భేష్



**కోవూరు, జనవరి 27 ప్రభాతవార్త** : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని విజయవాడ నుంచి వచ్చిన సోషల్ ఆడిట్ బృందం డీఆర్‌పీలు వి. కృష్ణప్ప, టి. చెన్నకేశవులు, నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా వారు నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనం సరఫరా అవుతుందా.. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా .. మధ్యాహ్న భోజన పథకం సిబ్బంది పరిశుభ్రంగా ఉన్నారా అనే విషయాలపై కూడా వారు ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా వారిరువురు రుచి చూసి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. వాస్తవంగా సోమవారం విద్యార్థినులకు వెజిటబుల్ బిర్యానీతో పాటు ఎగ్ కర్రీ ఉండాలి.. కానీ ఈ ఏజెన్సీ అదనంగా గోంగూర పచ్చడి విద్యార్థులకు అందించడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి, ఉపాధ్యాయులు ఉన్నారు.

# నేనున్నా నేనుంటా రూరల్ ఎమ్మెల్యే




**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 27, ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ ప్రాంతంలోని పేద, మధ్యతరగతి ఇళ్లకు వచ్చి కరెంటు కట్ చేస్తాం, ఇళ్ళు ధ్వంసం చేస్తామని ఎవరు భయపెట్టిన భయపడకండి మీకు నేనున్నా నేనుంటా అంటూ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి రూరల్ ప్రాంతం ప్రజలకు భరోసా ఇచ్చారు. సోమవారం నెల్లూరు కార్పొరేషన్లోని కమాండ్ కంట్రోల్ జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కమిషనర్ తో పాటు పాల్గొన్న అనంతరం రూరల్ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల విషయంలో చిన్న పొరపాటు జరిగినా నేను సహించేది లేదని తేల్చి చెప్పారు. నా ఆకాంక్ష ఒక్కటే నెల్లూరు లివబుల్ సిటీ గా ఉండాలన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల జోలికి వచ్చి, మీ ఇల్లు ధ్వసం చేస్తాం అని వస్తే మీ మిషన్లకు, ప్రజలకు మధ్య కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఉంటాడని చెప్పారు. ఎవరి కళ్ళల్లో ఆనందం కోసం అధికారులు తమాషాలు పడితే అందుకు రెట్టింపు మూల్యం చెల్లించుకుంటారని వివరించారు. నెల్లూరు కార్పొరేషన్ లో కొంతమంది అధికారులు సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. కొద్ధిమంది అధికారులు సామాన్య, మధ్యతరగతి ప్రజల విషయంలో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని , కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వీధుల్లోకి వచ్చిన రోజు వాళ్ళెవరూ మిమ్మల్ని కాపాడలేరని పేర్కొన్నారు. కొంతమంది అధికారులు మాత్రము నెల్లూరు లివబుల్ సిటీకి తూట్లు పొడుస్తున్నార నిబహిరంగంగా ఆరోపించారు. నెల్లూరు కార్పొరేషన్లో కొంతమంది అధికారులు సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఇక పై మీ వేషాలు నెల్లూరు రూరల్ లో చెల్లవని హెచ్చరించారు. పారిశుధ్యానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమిషనర్ ని కోరడం జరిగిందని కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విఎంఆర్‌నగర్ లో అమ్మవారి విగ్రహం ప్రత్యక్షం



**నెల్లూరు క్రైమ్ జనవరి 27, ప్రభాతవార్త** : నగరంలోని వి.ఎం.ఆర్ నగర్ లో సోమవారం ఉదయం అమ్మవారి విగ్రహం ప్రత్యక్షం కావడం కలకాలం రేపింది. స్థానికులు కాళీ ప్రదేశంలో తవ్వకాలు జరుపుతుండగా అమ్మవారి విగ్రహం లభించింది. దీంతో చుట్టుపక్కల వారితో పాటు నగరానికి చెందిన బిజెపి నాయకులు అక్కడికి చేరుకునే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తవ్వకాల్లో బయటపడింది అమ్మవారి విగ్రహాన్ని చూసేందుకు ప్రజలు తండోపతండాలుగా వస్తున్నడంతో ఎటువంటి భద్రతాపరమైన చర్యలకు విఘాతం కలగకుండా వేదయపాలెం సిఐ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు తీసుకున్నారు.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 407 అర్జీలు



**నెల్లూరు, జనవరి 27, ప్రభాత వార్త కలెక్టరేట్** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌వో ఉదయ భాస్కర్‌రావు, జడ్పీ సిఇవో విద్యారమ, జిల్లా పం చాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీల ను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేం దుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.

**అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి :** ఎఐఎస్ఎఫ్ జిల్లాలో పలు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో యథేచ్ఛగా అధి కఫీజు లు వసూలు చేస్తున్నారని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ విద్యార్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మెయిన్స్, నీట్ లాంటి పరీక్షల పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులపై బలవంతంగా ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. సమయపాలన కూడా పాటించకుండా తరగతులు ఎ క్కువసేపు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. దీంతో పదుల సంఖ్యలో విద్యార్థులు ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, వెంటనే స్పందించి ప్రైవేటు కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

**కండలేరు ముంపు గ్రామాల వాసులకు ఉద్యోగాలు కల్పించాలి** తెలుగుగంగ ప్రాజెక్టు అంతర్భాగమైన కండలేరు జలాశయం నందు సుమారు 22 గ్రామాల ప్రజలు ముంపునకు గురై ఇళ్లు, భూములు కోల్పోయారని, వీరిలో ఇంకా చాలామందికి ఉద్యోగా లు ఇవ్వాలని, వెంటనే మూడో జాబితా తయారు చేసి అర్హులందరికి ఉద్యోగాలు ఇవ్వాలని కండలేరు ముంపు గ్రామాల నిరుద్యోగులు కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. గతంలో జివో 98 మేరకు ఉద్యోగాలకు దరఖాస్తు చేయాలనే సమాచారం ముంపు వాసులకు తెలియనందున, ఎటువంటి ప్రచారం చేయనందున చాలామంది దరఖాస్తు చేయ లేదన్నారు. 5494 కుటుంబాల వారు నిరాశ్రయు లైతే అధికారులు ప్రాజెక్టు నందు ముంపునకు గురైన అందరికి సమాచారం ఇవ్వని కారణంగా మొదటి జాబితాను 168 మంది, రెండవ జాబితాలో 106 మందితో తయారు చేశారని, ఇంకా మిగిలిన అందరితో మూడో జాబితా తయారుచేసి ఉద్యోగాలు ఇవ్వాలని వారు కలెక్టర్‌కు విన్నవించారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 407 అర్జీలు** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 407 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 157 మున్సిపల్ శాఖకు సంబంధించి 32, పోలీసు శాఖలకు సంబంధించి 63, సర్వేకు 35, పంచాయతీ రాజ్ శాఖకు 27, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 10 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# దావోస్ పెట్టుబడులతో స్వర్ణాంధ్ర సాకారం

## వేమిరెడ్డి దంపతులు రాష్ట్రాన్ని సీఎం నారా చంద్రబాబు గాడిలో పెడుతున్నారు

## ప్రతి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా దావోస్ పర్యటన



**నెల్లూరు రూరల్, జనవరి 27, ప్రభాతవార్త** వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2025 సదస్సు ద్వారా రాష్ట్రానికి అధికంగా పెట్టుబడులు తీసుకువచ్చిన విజనరీ లీడర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులపై వారు హర్షం వ్యక్తం చేశారు. దావోస్ పర్యటన సూపర్ సక్సెస్ అయ్యిందని కొనియాడారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. గత పాలకుల వల్ల అదః పాతాలానికి పడిపోయిన పారిశ్రామిక రంగం, నేడు కొత్త పుంతలు తొక్కుతూ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సిద్ధమవుతోందన్నారు. దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు యువ నాయకులు రాష్ట్రమంత్రి నారా లోకేష్ ఎముకలు కొరికే చలిలో తిరుగుతూ.. ఎంతో శ్రమించి పలు కంపెనీలు మన రాష్ట్రానికి తీసుకువ చ్చా రన్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి 5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని, సుమారు 50 కంపెనీలు రాష్ట్రంలో తమ కార్యకలాపాలు ప్రారంభించడం సాధారణ విషయం కాదన్నారు. వీటితో దాదాపు 40,000 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నా యన్నారు. ఒక్క జూమ్ కాల్ తోనే మిట్టల్ స్టీల్ కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి 1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర విద్యా మరియు మానవుని శాఖ మంత్రి నారా లోకేష్‌దన్నారు. జనవరి 8న విశాఖపట్నంలో 2 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయడంలో నారా చంద్రబాబు నాయుడు కృషి పట్టుదల ఎంతో ఉందన్నారు. ప్రముఖ సంస్థలైన టిసిఎస్ బీపీసీఎల్, రిలయన్స్, గ్రీన్ కో, ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్, పీపుల్ టెక్ వంటి అనేక పరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టబోతున్నాయని, నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో త్వరలో మన రాష్ట్రం అన్ని రంగాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించబోతోందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న అపార వనరులు మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ పాలసీలపై పారిశ్రామికవేత్తలను మెప్పించారని చెప్పారు. భేటీ అయిన ప్రతి పారిశ్రామికవేత్త తమ ఎగ్జిక్యూటివ్ మెంబర్లతో చర్చించి రాష్ట్రానికి తప్పకుండా వచ్చి పెట్టుబడులు పెడతామని సానుకూలంగా స్పందించారని వివరించారు.

# స్థానిక సమస్యలు మా దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారాలు పొందండి కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 27, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లో స్థానిక సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారాలు పొందాలని కమిషనర్ సూర్యతేజ ప్రజలకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణను పరిశీలించేందుకు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనలో స్థానికులు కూడా భాగస్వాములు అయితే పనులు మరింత పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయగలమని తెలిపారు. డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు నగరపాలక సంస్థ నుంచి కొంత నిధుల పరిమితి ఉండటంతో, రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లు, స్థానిక ప్రజల సగభాగం ఆర్థిక సహకారంతో రోడ్లు, డ్రైను కాలువలు, ఇతర నిర్మాణాలను చేపట్టేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని తెలిపారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ సూర్యతేజ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం విలేకరులతో కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 086123567 77,08612316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు. అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్-25, హౌసింగ్-26, టౌన్ ప్లానింగ్-9,రెవెన్యూ-3, ఆర్.టి.ఐ-3, పబ్లిక్ హెల్త్-4, ఆప్కాస్ 1 మొత్తం 71 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, ఇంజనీరింగ్ ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ హిమబిందు, మేనేజర్ ఐనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నారా చంద్రబాబునాయుడు దావోస్ పర్యటన సూపర్ సక్సెస్ : ఎమ్మెల్యే



**కందుకూరు, జనవరి 27, ప్రభాతవార్త** రాష్ట్రానికి అధికంగా పెట్టుబడులు తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దావోస్ పర్యటన సూపర్ సక్సెస్ అయ్యిందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2025 సదస్సులో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. గత ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఆయన నిర్వాహకం వల్ల పారిశ్రామిక రంగం చీకట్లోకి వెళ్లిందని, ప్రస్తుతం ఆ రంగానికి కొత్త వెలుగులు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు యువ నాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని తెలిపారు. గతంలో ఐటీ రంగాన్ని తెలుగు ప్రజలకు పరిచయం చేసి తెలుగు వాడి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన చంద్రబాబునాయుడు ఇప్పుడు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజ కంపెనీలతో భేటీ అయ్యారని తెలిపారు. ఏడు పదుల వయసులో మైనస్ ఆరు డిగ్రీ చలిని సైతం లెక్కచేయకుండా దావోస్ వీధుల్లో వారిద్దరూ శ్రమ పడ్డారని, ఇద్దరి కృషి వల్ల 20 లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశం కలిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న అపార వనరుల మౌలిక సదుపాయాలు అత్యుత్తమ పాలసీల గురించి పారిశ్రామిక వేత్తలకు వివరించి మెప్పించారని చెప్పారు. భేటీ అయిన ప్రతి పారిశ్రామిక వేత్త తమ ఎగ్జిక్యూటీవ్ మెంబర్లతో చర్చించి రాష్ట్రానికి తప్పకుండా వచ్చి పెటుట్బడులు పెడతామని సానుకూలంగా స్పందించారని అన్నారు. గతంలో జగన్‌మోహన్‌రెడ్డి లాగా చేతకాని ప్రభుత్వంలో దావోస్ వెళ్ళకుండా ఇంట్లో కూర్చుని పబ్జి ఆడుకోలేదని విమర్శించారు. గత ఐదేళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి తీసుకురాలేనన్ని పెట్టుబడులు, ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలలలోనే సాధించిడం నారా చంద్రబాబునాయుడు పనితీరుకు ముందు చూపుకు నిదర్శనం అన్నారు. గతంలో జగన్‌మోహన్‌రెడ్డి జేటాక్స్‌తో పారిశ్రామికవేత్తలను బెదిరించి పారిపోయేలా చేశారని విమర్శించారు. తన కేసుల నుంచి బయటపడేందుకు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేందుకు విశాఖ ఉక్కును అమ్మేందుకు జగన్ రెడ్డి ప్రయత్నిస్తే నారా చంద్రబాబునాయుడుగాడి తిప్పిన అన్ని రంగాలను తిరిగి గాడిలో పెట్టారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మన రాష్ట్రాన్ని బిల్డప్ ఏపీగా తయారు చేస్తే, చంద్రబాబు దానిని సన్ రైజ్ ఏపీగా మార్చారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి ఐదు లక్షల కోట్లకు పైగా పెట్టుబడులతో సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చి తమ కార్యకలాపాలు ప్రారంభించడంతో పాటు 40 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని అన్నారు. ఒక్క జూమ్ కాల్‌తోనే మిట్టల్ స్టీల్ కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి 1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని పేర్కొన్నారు. జనవరి 8న విశాఖపట్నంలో 2 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయడంలో నారా చంద్రబాబునాయుడు కృషి పెట్టుదల ఎంతో ఉందన్నారు. ఇంకా ప్రముఖ సంస్థలైన టీసీఎస్ బీపీసీఎల్ రిలయన్స్ గ్రీన్‌కో ఆర్సీ ఎల్ ఆర్ మెటల్ అండ్ నిప్పాన్ స్టీల్ పీపుల్ టెక్ వంటి అనేక పరిశ్రమలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టబోతున్నాయని నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో త్వరలో మన రాష్ట్రం అన్ని రంగాల్లో పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధించబోతుందని శాసనసభ్యులు ఇంటూరి పేర్కొన్నారు. ప్రధానంగా రామాయపట్నం పోర్టు ప్రాంతంలో సుమారు 95 వేల కోట్ల రూపాయలతో బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ రాబోతుందని, దాని వల్ల కందుకూరు ప్రాంతంలో నిరుద్యోగ సమస్య తీరిపోయి పెద్ద ఎత్తున ఉపాధి లభించబోతుందని అన్నారు.

# హత్య చేసిన నిందితుడు అరెస్ట్



**నెల్లూరు క్రైమ్ జనవరి 27 ప్రభాతవార్త :** పెళ్లికి అంగీకరించలేదనే కారణంతో ఒక వ్యక్తిని శనివారం దారుణ హత్య చేసిన నిందితుడిని నవాబుపేట పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నవాబుపేట సీఐ షేక్ అన్వర్ భాష సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు స్థానిక జాకీర్ హుస్సేన్ నగర్ కు చెందిన షేక్ మహబూబ్ బాషా కుమార్తెతో అదే ప్రాంతానికి చెందిన సాహిద్ అనే యువకుడికి ఏడాది మే నెలలో నిశ్చితార్థం జరిపారు. అయితే షాహిద్‌కు చెడు వ్యసనాలు ఉండడం, పలు కేసులలో నిందితుడిగా ఉండడాన్ని ఇచ్చిన మహబూబ్బాషా కుటుంబం అతనితో తమ కుమార్తె జీవితం సరిగా ఉండదని భావించి పెళ్లిని రద్దు చేసుకున్నారు. అప్పటినుంచి మహబూబ్ బాషా పై సాహిద్ కక్షపెంచుకొని సమయం కోసం ఎదురుచూస్తూ వచ్చాడు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం స్థానిక శ్రీనివాస్ నగర్ వద్ద డ్యూటీ పై వెళుతున్న మహబూబ్ భాషాను తన తన మోటార్ సైకిల్‌తో గుద్దించి కింద పడ్డ అతనిపై కత్తితో విచక్షణ రహితంగా దాడి చేశాడు. స్థానికులు గమనించి గాయాల పాలైన మహబూబాషాను ఆసుపత్రి తరలించగా అప్పటికే అతను మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న నవాబుపేట సిఐ అన్వర్ భాష మన సిబ్బందితో కలిసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో స్థానిక ఎఫ్ సి ఐ కాలనీ వద్ద నిందితుడు సాహిద్ తచ్చాడుతుండగా అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని త్వరగా పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన ఈ అన్వర్ భాష అతని సిబ్బందిని నగర డిఎస్పి సింధు ప్రియ ప్రత్యేకంగా అభినందించారు.

## కనిగిరి రిజర్వాయర్ లో భారీ అక్రమ భవంతి నిర్మాణం తొలగించాలి

**నెల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త – కలెక్టరేట్** : హిందువుల కర్మ క్రతువులు నిర్వహించుకునే ప్రాంతంలో చర్చి నిర్మించడం వలన హిందువులు ఆందోళన చెందుతున్నారని నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని వవ్వేరు గ్రామంలో కనిగిరి రిజర్వాయర్ స్థలంలోని ఒక తెలుగు తమ్ముడు 150 అంకణాలు భారీ భవంతిని నిర్మించుకున్నారు. ఆ ప్రాంతంలో వవ్వేరు గ్రామస్తులు కర్మ క్రతువులు వందల సంవత్సరాలుగా నిర్వహించుకుంటున్నారు. అక్రమ కట్టడాన్ని తెలుగు తమ్ముడు చర్చి కింద మార్చేసి రాజకీయ ముసుగులో దానిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. అక్కడ హిందువులు ప్రభుత్వ నిర్లక్ష్యం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జల వనరుల శాఖ బఫర్ జోన్ లో సైతం ఇటువంటి నిర్మాణాలు చేపట్టకూడదు. అయితే ఏకంగా రిజర్వాయర్ లోనే చర్చి నిర్మాణం చేసి ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను దిక్కరించిన సంబంధిత స్పందించలేదు. వెంటనే అక్రమ కట్టడాన్ని తొలగించని పక్షంలో చట్ట వ్యతిరేక చర్య పై లోకాయుక్తలో దావా వేగినట్లు ఈ సందర్భంగా రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘురామయ్య, కరుణ, సుభాషిని, నాగలక్ష్మి, సుజన, వీర రాఘవులు, అల్లూరు నాగేంద్ర సింగ్, పద్మ, విజయలక్ష్మి, ఏవీ సుబ్బయ్య, నారాయణ యాదవ్, పైడమాని ఆదినారాయణ, చింత గింజల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల అవినీతిపై కేసులు నమోదు చేయాలి :కొప్పాల రఘు



**నెల్లూరు జనవరి 27, ప్రభాతవార్త: కలెక్టరేట్** జిల్లా కలెక్టర్ కార్యాలయం, తిక్కన్న ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు సోమవారం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌కి మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజిఎ), పనులకు సంబంధించి కులూరు గ్రామం నందు బోగస్ ఎస్సీ జాబ్ కార్డును పెంచలరెడ్డి తండ్రి దేవిరెడ్డి అనువారికి మంజూరు చేసి ప్రభుత్వ నిధులు, షెడ్యూల్ క్యాస్ట్ ప్రజాధనాన్ని వారి బ్యాంక్ ఖాతాకు జమ చేసిన ఫీల్డ్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, ఏపిఓ, ఎంపిడిఓ, ఏపిడి అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేసి సదరు బోగస్ జాబ్ కార్డు పొందిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పిఓఏ యాక్ట్ ను సుమోటోగా అమలు పరిచి వారి ఆస్తులను జప్తు జప్తు చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు వినత పత్రం అందజేశారు. ఈ మేరకు కొప్పాల రఘు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ఎంజిఎన్ఆర్ఈజిఎ నందు జాబ్ కార్డ్ కావాలంటే ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీ సంతకం చేసి ఆ యొక్క అప్లికేషన్ ఆయా మండల ఉపాధి హామీ పథకం కార్యాలయం (ఎం.సి.సి) నందు ఎ.పి.ఓ / ఎంపిడిఓ నిర్ధారించి కంప్యూటర్ ఆపరేటర్‌కి ఇచ్చిన పిదప ఎ.పి.ఓ లాగిన్ నందు నమోదు చేసిన యడల సదరు ఎంపిడిఓ లాగిన్ లో నమోదు ఐన పిదప జిల్లా డ్వామా కార్యాలయానికి పంపితే అప్పుడు జాబ్ కార్డ్ జనరేట్ అయిన తర్వాత వంద రోజుల పనులకు వారిని అర్హులుగా చేర్చి వలస దారులను నివారిస్తూ వారి కుటుంబాలకు ఆర్థికంగా ప్రోత్సహిస్తారని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధి హామీ పథకం చట్టం 2005 ప్రకారం వంద రోజులు పనుల్లో మొదటి ప్రయారిటీ ఎస్సీ/ ఎస్టీ వర్గాలకు చెందిన బిఎల్ఓ రేషన్ కార్డు దారులను గుర్తించి వారికి జాబ్ కార్డుల జాబితాలో చేర్చి ఉపాధి కల్పించాలి.

## బైనేటివారిపాలెంలో ఆక్రమణల చెరనుంచి భూమిని రక్షించాలి



**కావలి, జనవరి27 ప్రభాతవార్త :** కావలి రూరల్‌మండలం ఆనెమడుగు పంచాయితీ బైనేటివారిపాలెంలో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని, ఆ భూమిని ఆక్రమణల చెరనుంచి రక్షించి గ్రామానికి ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని బైనేటి వారిపాలెం గ్రామస్తులు డిమాండ్‌చేశారు. సోమవారం ఈ గ్రామస్తులు ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. ఆర్డీఓ వంశీకృష్ణకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. బైనేటివారిపాలెంలో 150 కుటుంబాలవారు నివసిస్తున్నారన్నారు. గ్రామానికి పడమరవైపు చెరువుతూముకు దక్షిణంగా ఉన్న దాదాపు 2 ఎకరాలు ప్రభుత్వ భూమిని కావలి తహశీల్దారు కార్యాలయంలో పనిచేస్తున్న ఓ చిన్నఉద్యోగి ఆక్రమించుకున్నారని వారు ఆరోపించారు. ఈ భూమిలో హద్దురాళ్లకూడా నాటించి, తన తల్లి పేరుతో ప్రభుత్వపట్టా ఇచ్చారంటూ గ్రామస్తులను బెదిరిస్తున్నారన్నారు. భూమిలోకి అడుగుపెడితే అంతుచూస్తామని హెచ్చరికలు చేస్తున్నారన్నారు. ఈ భూమికి తూర్పువైపున గ్రామ ప్రాథమిక పాఠశాల, పారుదల కాలువకూడా ఉందన్నారు. ఆక్రమణకు గురైన భూమి మా ఇళ్లవద్దనుంచి పశువులు చెరువులోనికిపోయి నీరు త్రాగడానికికూడా వీలులేకుండా పోయిందన్నారు. రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి ఆ భూమిని స్వాధీనంచేసుకుని గ్రామానికి ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## సిపిఎం మహాసభలు జయప్రదం చేయాలంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు




**కావలి, జనవరి27 ప్రభాతవార్త :** సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు జయప్రదం చేయాలంటూ కావలి పట్టణంలోని ప్రధానకూడళ్లలో సోమవారం ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటుచేసి కరపత్రాలను పంపిణి చేశారు. ఇంటింటికి తిరుగుతూ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం నేతలు కోరారు. ఈ మహాసభలు నెల్లూరు నగర ంలో జరగడం చాలా సంతోషకరమని తెలిపారు. ఈ మహాసభలు జయప్రదం అయ్యేందుకు ప్రజలు సహకరించాలని, ఫిబ్రవరి 3వతేది నెల్లూరు విఆర్‌సి కళాశాల గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగసభలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బృందకారత్, ఎంఎ బేబి, బివి రాఘవులు, సిపిఎం రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసరావు, కేంద్రకమిటి సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్రకార్యదర్శి వర్గసభ్యులు డి.రమాదేవి, జిల్లాకార్యదర్శి మూలం రమేష్, తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణకార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, పట్టణ కమిటిసభ్యులు వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, మధుసూధన్‌రావు, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జర్నలిస్ట్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి, జనవరి27 ప్రభాతవార్త :** బోగోలు మండలంకు చెందిన జర్నలిస్ట్ ఏనుగుల రవిచంద్రారెడ్డి రోడ్డుప్రమాదానికి గురై కావలిలోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడన్న విషయం తెలుసుకుని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెకటకృష్ణారెడ్డి ఆ వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. ఆయన బోగోలుకు వెళుతుండగా ముంగమూరు క్రాస్‌రోడ్డువద్ద లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడ్డ ఆయనను అంబులెన్స్‌లో కావలి ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఎమ్మెల్యే దగుమాటి కోరారు. ధైర్యంగా ఉండాలని గాయాలనుండి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసి మాజీ డైరక్టర్ తిరివీధి ప్రసాద్, టిడిపి నేత అల్‌హర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## దగదర్తి తహశీల్దార్ కార్యాలయండో గ్రీవెన్స్‌డే



**దగదర్తి, జనవరి 27, ప్రభాతవార్త :** దగదర్తి మండల తహశీల్దార్ కార్యాల యంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డేకు పలు సమస్యలపై అర్జీదారులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బా నాయుడు ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకుని ప్రజల సమస్యలపై అధికారులతో మాట్లాడటం జరిగింది. ముఖ్యంగా భూ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని అర్హులైన పేదలకు పెన్షన్లు మంజూరు అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అదే విధంగా వ్యవసాయమే తమ జీవనాధారంగా చేసుకుని బ్రతుకుతున్న రైతుల పొలాల సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వారిని కోరారు. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడుతో పాటు దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో ఆయా గ్రామాల మహిళలు, రైతులు పాల్గొన్నారు. వచ్చిన వారికి వారి సొంత ఖర్చులతో భోజన వసతి కల్పించారు.

## రాజ్యాంగ ధిక్కారానికి పాల్పడిందే కాంగ్రెస్




**నెల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త–వైద్యం :** కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగమంటే గౌరవం లేదని పలుమార్లు రాజ్యాంగ దిక్కారానికి పాల్పడిందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శిపారెడ్డి, వంశీధర్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం నగరంలోని ముత్తుకూరు బస్టాండ్ నుండి వీఆర్‌సీ సెంటర్ వరకు సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, రాజ్యాంగ గౌరవ ర్యాలీ నిర్వహించి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వంశీధర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగం రద్దు చేస్తుందని చెప్పడం పూర్తిగా అవాస్తవమన్నారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో కేవలం 15 సార్లు మాత్రమే రాజ్యాంగ సవరణ జరిగింది. కానీ కాంగ్రెస్ హయాంలో ఎన్నో మార్లు రాజ్యాంగాన్ని సవరిస్తూ, ఆయా చట్టాలను దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. అంబేద్కర్ వారసులమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు గతంలో ఆయనను రెండు సార్లు ఎందుకు ఓడించారని ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలు నేటికి సమాజానికి మార్గదర్శకాలు కావాలని, మనకు ఓటు హక్కు, సమాన విద్యావకాశాలు, కుల మతాలకు అతీతంగా సమానత్వం ఇవన్నీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే సాధ్యమయ్యాయన్నాడు. ఆయన మహోన్నత వ్యక్తిత్వం నేటి తరాలకి స్ఫూర్తి అని ఆయన పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయుడు, ప్రధాన కార్యదర్శి నరేష్, నవీన్, ఓబీసీ మోర్చా జోనల్ ఇన్‌ఛార్జీ ముక్కు రాధాకృష్ణ గౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రసాద్, మండల అధ్యక్షులు, మింగా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై మృతిచెంది ఉన్న చిరుతపులి



**మర్రిపాడు, జనవరి27,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం సింగనపల్లి అటవీ ప్రాంతం సమీపంలో విజయవాడ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుతపులి మృతిచెందిఉంది. అర్ధరాత్రి రోడ్డు దాటుతున్న సమయంలో వాహనం ఢీకొనడంతో చిరుత తీవ్ర గాయాలతో రోడ్డుపై పడిపోయింది. దీంతో జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులు భయభ్రాం తులవుతున్నారు. చివరకు తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడిన చిరుతపులి అక్కడే మృతిచెందిందని సమాచారం తెలుసుకున్న ఆత్మకూరు రేంజ్ అధికారి ఆర్.శేఖర్ సంఘటనా స్థలానికి చేరుకొని చనిపోయిన చిరుతపులి ని డిఆర్ఓ నాగయ్యతో కలిసి పరిశీలించారు. చనిపోయిన చిరుత వయసు సుమారు 6సంవత్సరాలు ఉంటుందని రేంజ్ అధికారి శేఖర్ మీడియాకు తెలిపారు. శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అధికారులు చనిపోయిన చిరుతను పరిశీలించి తర్వాత పోస్టుమార్టం చేసి ఖననం చేస్తారన్నాని రేంజ్ అధికారి తెలిపారు.

## శ్మశాన వాటిక ఏర్పాటు చేయండి



**నెల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త కలెక్టరేట్ :** రాపూరు మండలం గుండవోలు గ్రామ కండలేరు పునరావాస కేంద్రంలో ఎస్సి,ఎస్టి పేదలకు శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవరం కలెక్టరేట్‌లోని ప్రజాసమస్యల పరిష్కారం వేదికలో కలెక్టర్ ఆనంద్‌కి యానాదుల సంక్షేమ సంఘం అద్వర్యంలో వినతిపత్రం సమర్పించరు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 600 కుటుంబాల వారు శ్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని పలుమార్లు తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని శ్మశాన వాటీక ఏర్పాటు చేయాలని కోరారు. యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య జిల్లా అధ్యక్షులు మానికల మురళీ, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, నాగరాజు, గోపి పాల్గొన్నారు.

## మినీ షాదీ మంజిల్ నిర్మాణానికి 2లక్షలు విరాళం



**మర్రిపాడు, జనవరి27, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం నందవరం గ్రామంలో300ముస్లిం కుటుంబాలు నివాస ముంటున్నాయని ఆగ్రామ స్తులు వివాహాలు చేసుకునేందుకు సరైన సదుపా యాలు లేక చాలా దిబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని ఆ గ్రామస్తులు నిత్య అన్నదాత కంచి పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ఆయన స్పందించి ఆగ్రామ ముస్లింలకు భరోసా కల్పిస్తూ సోమవారం స్వయంగా ఆగ్రామానికి వెళ్ళి మజీద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మినీ షాదీ మంజిల్ నిర్మాణానికి 2లక్షల రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఎప్పుడైనా తన అవసరం ఉంటే అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.అందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన్ను శాలువాలు , పూలమాలలతో సత్కరించారు. అనంతరం పరమేశ్వర్‌రెడ్డి కి ధన్య వాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలకృష్ణకు పద్మవిభూషణ్ హర్షణీయం



**వింజమూరు, జనవరి27,ప్రభాతవార్త:** సినీనటుడు, హిందుపురం ఎమెల్యే నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ ను ప్రకటించడం హర్షణీయమని బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు షేక్ షరీఫ్ పేర్కొన్నారు. బాలకృష్ణ సినీ పరిశ్రమలో ఎదురులేని నటుడిగా , బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మెన్‌గా , రాజకీయ రంగంలో రారాజుగా తనకం టూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంటూ తెలుగు చిత్రపరిశ్రమకు ఎనలేని సేవలందించిన కుటుంబం నందమూరి కుటుంబమన్నారు. ఇలాంటి నాయకుడికి పద్మవిభూషణ్ రావడం అభినందనీయమన్నారు.

## విశ్వోదయ తెలుగుపండిట్ దేవకిదేవి గుండెపోటుతో మృతి



**కావలి జనవరి27 ప్రభాతవార్త :** కావలి విశ్వోదయ బాలుర ఉన్నతపాఠశాలలో గ్రేడ్–2 తెలుగుపండిట్‌గా పనిచేస్తున్న ప్రోలవరపు దేవకిదేవి సోమవారం గుండపోటుతో మృతిచెందారు. ఆమె మృతికి సంతాపంగా పాఠశాల శెలవు ప్రకటించినట్లు ప్రధానోపాధ్యాయులు ఎన్.ద్వారకనాథ్‌చౌదరి తెలిపారు. ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కోరారు.

## వెంకటాద్రిపాళెంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



**వింజమూరు, జనవరి27,ప్రభాతవార్త:** వింజమూరు మండలం శంఖవరం పంచాయతీ పరిధిలోని వెంకటాద్రిపాళెంలో రిటైర్డ్ డిఎంఅం డ్‌హెచ్ఓ డాక్టర్ మాశిలామణి , వారి కుటుంబ సభ్యులు పేదలకు ఉచితంగా మందులు అందజేసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంక టాద్రిపాళెం గ్రామ ప్రజలతో సుమారు 30ఏళ్ళుగా పరిచయా లున్నాయన్నారు. తాను ప్రభుత్వ వైద్యునిగా ఈప్రాంతంలో పనిచేసే సమయంలో ఈ గ్రామంనుండి అత్యధికమంది కంకర మిల్లు వద్ద కంకర కొట్టుకుంటూ జీవనం సాగించేవారని అలాంటి సమయంలో ఎంతోమంది అనారోగ్యంపాలై డబ్బులు వెచ్చించి ప్రవేటు వైద్యశాలకు వెళ్ళలేక ప్రభుత్వాసుపత్రికి వచ్చేవారని వారికి వైద్యసేవలందించి వారికష్టాలను గమనించి ఎన్నోసార్లు ఆప్రాంతాల్లో ఉచిత మెడికల్‌క్యాంప్‌లు కూడా నిర్వహించామన్నారు. ప్రస్తుతం చలి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఈప్రాంత ప్రజలకు తనవంతుగా వందమందికి దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. అందరూ ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు.ఈకార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, స్నేహ, నిర్మల, ప్రీతికామణి , ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్ధులకు అవగాహన




**దుత్తలూరు,జనవరి27,ప్రభాతవార్త:** విద్యార్ధి దశనుంచే రహదారి భద్రతా ప్రయాణాలపై అవగాహన కలిగివుండాలని కావలి ఆర్‌డిఒ వై సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం దుత్తలూరు మండల కేంద్రంలోని విశ్వతేజ సిద్దార్ధ పాఠశాలల విద్యార్ధులకు 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగ అవగా హన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు హెల్‌మెట్ ధారణప్రాణానికి రక్షణని సెల్‌ఫోన్‌లో మాట్లాడుతు వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమాన్నరు.సీటు బెల్ట్ ధరించడం అతివేగాన్ని నియంత్రించుకోవాలని అపుడే ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు.పరిమితికిమించి ఆటోలలో ప్రయాణించవద్దని ఆయన విద్యార్ధులకు సూసించారు.ఈకార్యక్రమంలో కావలి బ్రేక్ ఇన్‌స్పెక్టర్ ఆర్ సుంద ర్‌రావు,అసిస్టెంట్ బ్రేక్ ఇన్‌స్పెక్టర్ వి లక్ష్మి,పాఠశాల కరస్పాండెంట్లు డి వాసుదేవరెడ్డి ,ఉయద్‌శంకర్‌రెడ్డి,విద్యార్ధిని విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్మవారిపల్లిలో పొలం పిలుస్తోంది



**సైదాపురం, జనవరి 27, ప్రభాతవార్త :** పరిధిలోని కమ్మవారిపల్లిగ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ శాఖాధి కారిణి హైమావతి సోమవారం గ్రామ సభలు నిర్వహించారు. రైతులు వేసిన వరి నారును ఆమె సందర్శించారు. వరిలో జింక్ లోపంను గుర్తించి వాటి నివారణకు రైతులకు పలు మందులు సిఫార్సు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## కర్మకాండలకు 80వేలు దాతృత్వం



**ఆత్మకూరు, జనవరి27,ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలో ఇటీవల మృతిచెందిన 8 మంది కుటుంబాలకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, నిత్యాన్నదాత కంచిపరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 10వేల రూపాయల వంతున నగదును అందజేశారు. సంవత్సరంపైగా ఆత్మకూరు పట్టణంలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు చనిపోయిన వారి కర్మకాండలకు ఒక్కొక్కరికి 10వేల రూపాయల వంతున తమ ట్రస్ట్ ద్వారా అందజేస్తున్నారు. పట్టణంలోని 3వార్డు పరిధిలోని షేక్ షకీల కుటుంబానికి, 5వ వార్డులోని పోదిలి నడిపి నర్సింహులు కుటుంబానికి, 9వ వార్డులోని పాలం కి మంజుల, చలమల శివారెడ్డి, కోలగట్ల బ్రహ్మయ్య, 19వ వార్డులోని నాగులూరి రమణయ్య, 22వ వార్డులోని కోటకొండ రోశమ్మల కుటుంబాలకు ఒక్కొక్కరికి 10వేలరూపాయల వంతున 80వేలరూపాయలనుఅందజేశారు. ఈకార్యక్రమంనిర్విరామంగా కొనసాగుతోంది.

## కౌశల్యమ్మకు కావలి ఎమ్మెల్యే కావ్య ఘన నివాళి



**వింజమూరు, జనవరి27,ప్రభాతవార్త:** మండలంలోని గుండెమడకల నివాసి ఎఫ్‌సిఐ మాజీ డైరెక్టర్ , బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు అంకినపల్లి ఓబులురెడ్డి సతీమణి కౌశల్యమ్మ ఇటీవల మృతిచెందారు. ఆమె మృతికి కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి , మాజీ ఎపి పోలీస్‌కార్పోరేషన్ చైర్మెన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి లు సోమవారం ఓబులరెడ్డి నివాసానికి వెళ్ళి కౌశల్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా అంకినపల్లి ఓబులురెడ్డి, ఆయన తనయుడు శివశంకర్‌రెడ్డితో కౌశల్యమ్మ మృతి కారణాలు తెలుసుకున్నారు. ఓబులురెడ్డి కుటుంబంతో ఎమ్మెల్యేకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, కావలి టిడిపి నాయకులు రాజ్‌కుమార్‌చౌదరి,మధుబాబు నాయుడు, నాయుడు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శిని సస్పెండ్ చేయడం దారుణం



**వింజమూరు, జనవరి27,ప్రభాతవార్త:** మండలంలోని కాటేపల్లి పంచాయతీ కార్యదర్శి నిధులు దుర్వి నియోగం చేశారని సస్పెండ్ చేయడం దారుణమని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు అంబేద్కర్ మాదిగ పేర్కొ న్నారు. ఈసందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ షాడో సర్పంచ్ వలనే పంచాయతీ కార్యదర్శి ససె ్పండ్‌కు గురైందన్నారు. వెంట నే ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు . కాటేపల్లి పంచాయతీ కార్యద ర్శిగా నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న కార్యదర్శిపై కక్షపూరితంగా దళిత మహిళాకార్యదర్శిని షాడో సర్పంచ్ చెప్పినట్లు విధులు నిర్వహించలేదన్న నెపంతో కక్షపూరితంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి సస్పెండ్ చేయించారన్నారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి సర్పంచ్ చెక్‌పవర్‌ను రద్దు చేయాలన్నారు. గడిచిన రెండుమూడు నెలల నుండి కార్యదర్శిపై షాడో సర్పంచ్ అనేక ఆరోపణలు చేస్తూ ఆమెను మాన సికంగా ఇబ్బంది పెట్టడం, విధులకు ఆటంకలిగించడం ,ప్రశ్నించిన కార్యదర్శిపై షాడో సర్పంచ్ కుట్రపన్ని ఇబ్బందులకు గురిచేయడం దారుణమన్నారు. వెంటనే జిల్లా స్థాయి అధికారులు గ్రామంలో విచారణ జరిపి కార్యదర్శికి న్యాయం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింహాద్రి , తిరుమలేశ్, మండల అధ్యక్షుడు సురేష్, మధు, పవన్, మస్తాన్, మధు, ఎం.మదన్ పాల్గొన్నారు.

## హెల్‌మెట్ వాడకం తప్పనిసరి



**వరికుంటపాడు, జనవరి27, ప్రభాతవార్త:** వాహనదారు లు తప్పనిసరిగ హెల్‌మెట్‌ల వినియోగాన్ని తప్ప నిస రిగ పాటించాలని ఎస్‌ఐ రఘునాద్ అన్నారు. సోమవారం జాతీయ రోడ్‌భద్రత వారోత్స వాలలో భాగంగ మహిళలకు హెల్‌మెట్‌ల వినియోగంపై అవగాహన కల్పిస్తు స్థానిక పోలీస్ స్టేషన్‌నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు ప్రతివక్కరు హెల్‌మెట్ ధరించాలని ట్రాఫిక్‌రూల్స్‌ను పాటించాలని సూసించారు.వాహనాలకు సంబందించి పత్రాలను కలిగివుండాలని డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం



**కోవూరు, జనవరి 27ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు వయస్సు నిండకుండా ఆడపిల్లకు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు తమ బిడ్డలకు వివాహ వయస్సు వచ్చిన తర్వాతే పెళ్లిళ్ల చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. మండలం గుమ్మ లదిబ్బ గ్రామంలో సోమవారం బాల్య వివాహాల నిర్మూలనపై తల్లులకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆడపిల్లకు బాల్య వివాహం చేయడం వలన వారిలో ఆరోగ్యపరంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి వస్తుందన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలు చేసే సమయంలో పెళ్లి చేసిన వారు, హాజరైన వారు కూడా శిక్షకుఅర్హులేనన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఎంఎస్‌కేలు ఉన్నారు.

## ఉల్లాస్‌పై శిక్షణ



**వరికుంటపాడు, జనవరి27, ప్రభాతవార్త:** నిరక్షరాస్యులైన మహిళలకు అక్షరాస్యులుగ తీర్చిదిద్దడమే లక్ష్యంగ ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎంపిడిఒ గొట్టిపాటి వేణుగోపాల్‌రావు అన్నారు .స్థానిక శ్రీశక్తి భవన్‌లో సోమవారం ఎపిఎం సుధాక ర్‌రావు ఆద్వ ర్యంలో ఉల్లాస్ మండలస్థాయి శిక్షణా కార్యక్ర మం నిర్వహించారు.ఈసందర్భంగ ఎంపిడిఒ మాట్లాడుతు 15సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులైన పొదుపు సంఘాల సభ్యులు,అంగన్‌వాడి హె ల్పర్‌లు గ్రామ పంచాయతి పారిశుద్య కార్మికులతోపాటు మద్యాహ్న భోజన వంటమనుషులు,ఆయాలు తదితరులను అక్షరాస్యులుగ తీర్చిదిద్దడంలో వాలంటీర్లు ముఖ్యపాత్ర పోషించాలని సూసించారు.అనంతరం ఉల్లాస్ కిట్లను పింపిణిచేశారు.ఈకార్యక్రమంలో అకౌంటెంట్ భాను,సిసిలు,తదితరులు పాల్గొన్నారు.

## 3వ బుచ్చి మున్సిఫల్ వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక

**బుచ్చి జనవరి 27 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ వైస్ చైర్‌పర్సన్స్ రెండు స్థానాలకు ఫిబ్రవరి 3 వ తేది ఎన్నిక జరగనుండి.నోటిఫికేషన్ విడుదలైనట్లు కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. 30వ తేదీపైన నామినేషన్ల ప్రక్రియ కొనసాగనుంది. ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా గెజిటెడ్ అధికారిని కూడా ఏర్పాటు చేస్తారు.గతంలో వైసిపి ప్రభుత్వం హయాంలో షేక్.షాహుల్,కోటంరెడ్డి లలితారెడ్డి వైస్ చైర్‌పర్సన్‌లుగా ఉన్నారు.వారు రాజీనామ చేసిన తరువాత ఆరెండు స్థానాలు ఖాళీ కాగా ఇప్పుడు ఈ రెండింటికి ఎన్నిక జరగనుంది.గతప్రభుత్వం హయాంలో టిడిపి ఇద్దరు కౌన్సిలర్లు,వైసిపికి 18 మంది కౌన్సిలర్లు ఉన్నారు.టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాతకొంతమంది కౌన్సిలర్లు టిడిపికి వెళ్లడంతో టిడిపికి బలం పెరిగింది.ఇప్పుడు వైసిపికి తొమ్మిది మంది, టిడిపికి 11 మంది కౌన్సిలర్లు ఉన్నారు. మరి వైస్ చైర్‌పర్సన్ల రెండు స్థానాలు ఎవ్వరికి దక్కనున్నాయో వేచి చూడాల్సిందే !

## యువగళం పూర్తి అయి రెండేళ్ళు బుచ్చిలో టిడిపి నేతల సంబరాలు

**బుచ్చి జనవరి 27 ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వాన్ని ఎదిరించి నారాలోకేష్ యువగళం పాద యాత్ర చేసి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బుచ్చిరెడ్డి పాళెంలోని టిడిపినాయకులు సంబరాలు చేసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు ఎంవి శేషయ్య, నీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృష్ణా, నాయకులు వింజం రామానాయుడు, వింజం మహేష్‌నాయుడు, దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్, చిలకా బాలకుమార్, దశరధ్ తదితరులు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అప్పట్లో వ్యంగ్యంగా మాట్లాడిన వారందరి నోళ్ళు మూయించాడని వారు పేర్కున్నారు. అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి అందరు భయపడ్డారు. కాని అప్పటి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రశ్నిస్తు నారాలోకేష్‌బాబు యువగళం పాదయాత్ర చేసి చరిత్ర సృష్టించారని వారు కొనియాడారు. నేడు విద్యాశాఖ మంత్రిగా అద్భుతమైన పాలన అందిస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా అందరు కేకును కట్ చేశారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే జీవితం సుఖమయం అవుతుంది

**కావలిరూరల్, జనవరి27 ప్రభాతవార్త :** విద్యార్థులు తమ లోపాలను సరిదిద్దుకుని కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే జీవితం సుఖమయమవుతుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలియచేశారు. కావలి శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల 10వ వార్షికోత్సవం వేడుకలు కావలి సమీపాన ఉన్న జమ్మ లపాలెంవద్దగల ఎస్‌వీఆర్ గార్డెన్స్ కళ్యాణమం డపం నందు సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగి ంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి కళాశాల యాజ మాన్యం, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయనను, తెలుగుదేశంపార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి నాయుడులను, కొంతమంది ముఖ్యఅతిథులకు కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులకు ఎమ్మెల్యే దగుమాటి చేతులమీదుగా స్కాలర్‌షిప్‌లు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులు విద్యార్థిదశనుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నతశిఖరాలను అందుకోవడానికి అర్హత సాధిస్తారని తెలియచేశారు. విద్యార్థులు మత్తుపదార్థాలవైపు వెళ్లవద్దని, క్షణికానందంకోసం జీవితాన్ని నాశనం చేసుకో వద్దని తెలిపారు. 7 సంవత్సరాలు కష్టపడి చదివితే జీవితాంతం ఆనందంగా గడపవచ్చునని తెలియచేశారు. ప్రస్తుతం సంతోషాలకోసం సమయం వృధాచేస్తే జీవితం కష్టాలపాలవుతుందని తెలియచేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు మాజీ ఛైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, కళాశాల కరస్పాండెంట్ బట్టేపాటి అశోక్‌కుమార్, డైరెక్టర్ మాలకొండయ్య, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్‌డేని సద్వినియోగం చేసుకోండి

**మనుబోలు జనవరి 27 ప్రభాతవార్త ;**మనుబోలు మండల తాహసిల్దారు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌ని మండల ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని తహసిల్దారు సిహెచ్ సుబ్బయ్య సూచించారు. తహసిల్దారు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతు సోమవారం జరిగే గ్రీవెన్స్ అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని ప్రజలు ఇచ్చిన అర్జీలు బిజిఆర్‌ఎస్ వెబ్ సైట్లో అప్లోడ్ చేసి ఆయా శాఖల అధికారులతోపాటు లబ్దిదారులకు కూడా నిర్ణీత సమయంలో తమ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా ఎప్పటికప్పుడు ఆయా సమస్యలపై ఆయా అధికారులకు సమాచారం పంపడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన సమయాకిని పరిష్కార దిశగా కృషి చేస్తామని తెలిపారు. మండల ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో గ్రీవెన్స్‌కి సమర్పించి గ్రీవెన్స్‌డేను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కాలేయందానంచేసిన టీమ్‌సేవియర్స్‌సభ్యుడు భార్గవ్‌ను సత్కరించిన ఎమ్మెల్యే

**కావలి, జనవరి27 ప్రభాతవార్త :** మరో ప్రాణాన్ని కాపాడడానికి తన శరీరంలోని 50శాతం కాలేయం దానంచేసిన కావలి టీమ్‌సేవియర్స్ సభ్యుడు భార్గవ్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి దుశ్శాలువాతో సత్కరించి అభినందిస్తూ ఆలింగనం చేసుకున్నారు. నీ సేవాతత్పరతకు హ్యాట్సాఫ్ అంటూ ఎమ్మెల్యే కొనియాడారు. టీమ్ సేవియర్స్ సభ్యులు చేస్తున్న సేవలు ఎంతైనా అభినందనీయమన్నారు. ఒక ప్రాణాన్ని కాపాడేందుకు కాలేయదానం చేయడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. ఎమ్మెల్యే ఆలింగనం చేసుకోవ డంతో అక్కడ చప్పట్లవర్షం కురిసింది. కావలి రెడ్‌క్రాస్‌లో జరిగిన కార్యక్రమంలో భార్గవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ విశ్రాంత మేనేజర్, రెడ్‌క్రాస్ బాధ్యుడు హరినారపరెడ్డి, అభయం, టీమ్‌సేవియర్స్ సభ్యులు పాల్గొన్నారు.



## కలయిక విజ్ఞానకేంద్రం ప్రారంభోత్సవ ఆహ్వానపత్రిక ఆవిష్కరణ

**కావలి, జనవరి27 ప్రభాతవార్త :** కావలి రామ్మూర్తిపేటలోని షిరిడిసాయి మందిరానికి సమీపంలో ఉన్న "కలయికో" కళ్యాణమండపం గ్రౌండ్‌ఫ్లోర్‌లో కలయిక విజ్ఞానకేంద్రం ప్రారంభోత్సవ ఆహ్వానపత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ విజ్ఞానకేంద్రం కన్వీనర్లు యిలింద్ర లావణ్య, జి.రాంప్రసాద్, సలహాదారులు చాకలికొండ శారదలు మాట్లాడారు. ఫిబ్రవరి 1వతేది ఉదయం 10 గంటలకు కావలి ఆర్డీఓ వంశీకృష్ణ చేతులమీదుగా కలయిక విజ్ఞానకేంద్రాన్ని ప్రారం భించడం జరుగుతుందన్నారు. ఈ విజ్ఞానకేద్రంలో కమ్యూనిటి లైబ్రరి ఉంటుందన్నారు. ప్రారంభోత్సవానికి ప్రజలు, పుస్తకప్రియులు, విజ్ఞానాభిలాషులు, యువజనులు, విద్యార్థులు పోటీపరీక్షలకు హాజరు అవుతున్న అభ్యర్థులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ అధ్యాపకులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్డీఓతోపాటు హైదరాబాద్ విజ్ఞానదర్శిని వ్యవస్థాపకులు టి.రమేష్, కావలి జవహర్‌భారతి విశ్రాంత చరిత్రశాఖ హెచ్‌ఓడి డాక్టర్ జె.కృష్ణప్రసాద్‌బాబులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.



## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**కలువాయి జనవరి 27 ప్రభాతవార్త :** 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ శివసాయి కళాశాల నందు భారత రాజ్యాంగం విశిష్టత అనే అంశంపై అంబేద్కర్ ధర్మపోరాట సమితి (ఏడిపిఎస్) ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఏడిపిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిజమాల ప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నరేంద్రకుమార్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం రాజ్యాంగం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాసులు, సిఆర్‌ఎంటి నాగేశ్వరరావు, ఏడిపిఎస్ నాయకులు రేవూరు శ్రీనివాసులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనదారుల ప్రాణానికి రక్ష హెల్మెట్

**వింజమూరు, జనవరి27, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనదారులకు ప్రయాణంలో హెల్మెట్ ప్రాణానికి రక్షణగా నిలుస్తుందని కావలి బ్రేక్‌ఇన్స్‌పెక్టర్ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వింజమూరులోని శ్రీనేతాజీ వికాస్ జూనియర్ కళాశాలలో 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ద్విచక్రవాహదారునికి హెల్మెట్ వారి ప్రాణానికి రక్షణగా నిలుస్తుందన్నారు. ప్రమాదాల నివారణకు హెల్మెట్ లేని ప్రయాణం జరిమానాకు కారణమ వుతుందన్నారు. కావున తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఫోన్ మాట్లాడరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసు నమోదు చేస్తామన్నారు. మైనర్ డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అతివేగం అ్యతంత ప్రమాదకరమన్నారు. ఆటోలో డ్రైవర్లు అధికలోడుతో ప్రయాణించడం నేరమన్నారు. కారు నడిపేటప్పుడు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వారిని గమనించిన వారు మానవతాదృక్పదంతో ఆసుపత్రికి చేరి ్పంచాలన్నారు. వారికి ప్రభుత్వ ప్రోత్సాహకం లబిస్తుందన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌ను తెలుసుకొని పాటిస్తూ కుటుంబ సభ్యులకు రూల్స్ గురించి తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కె.వి.రత్నం, మోటార్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఆర్.సుందర్‌రావ్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మీబాయి, కళాశాల ప్రిన్స్‌పాల్ మధుసూధన్‌రెడ్డి , విద్యార్థులు పాల్గొన్నారు.



## ల్యాబ్ సేవలు మరింత పెంచేలా దృష్టి పెట్టాలి

**కోవూరు, జనవరి 27ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సంబంధించి ల్యాబ్ సేవలను మరింత పెంచేలా ల్యాబ్ టెక్నీషియన్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా క్షయ, టీబీ, ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ప్రయోగశాలను సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది వారివారి పరిధిలో ప్రస్తుతం ఫిబ్రవరి 2వ తేది వరకు లెప్రసీ వ్యాధికి సంబంధించి డోర్ టు డోర్ సర్వే చేస్తున్నారన్నారు. దీనిని నిర్దేశించిన సమయంలో నూరుశాతం లక్ష్యాలను పూర్తిచేసేలా వారు తగు చొరవ తీసుకోవాలన్నారు. రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటికప్పుడు వాటిని అప్‌డేట్ చేసేలా ల్యాబ్ టెక్నీషియన్లు తగు చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నిర్దేశించిన వేళల్లో విధులు పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రయోగశాలకు వచ్చే రోగులను ఆదరించాలని, వారి పట్ల ఏ సమయంలో కూడా అమర్యాదగా ప్రవర్తించకూడదన్నారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, ల్యాబ్ టెక్నీషియన్లు, క్షయ నివారణ సిబ్బంది ఉన్నారు.



## ఉద్యోగులకు భద్రత కల్పించాలని కమిషనర్‌ను కోరిన ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు

**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 27, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సిసి. ప్రవీణ్ కుమార్ తో తేదీ: 25-01-2025 ఉదయం మేయర్ భర్త జయవర్ధన్ పేషీలో ప్రవర్తించిన తీరును నిరసిస్తూ సిబ్బంది అందరూ నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేసి కమిషనర్ సూర్యతేజకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో సోమవారం వినతిపత్రం ద్వారా ఉద్యోగుల విధులకు ఆటంకం కలగకుండా గట్టి భద్రతా చర్యలను చేపట్టాలని ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు, సభ్యులు కోరారు. ఈ కార్యమంలో అసోసియేషన్ అధ్యక్షులు పరుచూరి శీనయ్య, నాయకులు చక్రపాణి , ఇనాయి తుల్లా, కృష్ణారావు, సభ్యులు యన్.కృష్ణ కిషోర్, అజయ్, సిహెచ్. రవి, టి.శరత్ బాబు, జి.రవీంద్ర, మాల కొండయ్య, శరత్ చంద్ర, కోరేశ్ తదితరులు ఉన్నారు.



## నగర రోడ్లు , టిడ్కో గృహ సమస్యలు పరిష్కరించాలి

**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 27, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయకుమార్ సూచన మేరకు జిల్లా జనసేన నాయకులు నూనె మల్లికార్జునల్ యాదవ్ సోమవారం నగరపాలక సంస్థ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరునగరం లోని రామలింగ పురం , గోమతినగర్ లో రోడ్లు అస్తవ్యస్తతగా ఉన్నందున ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అనవసర అయిన చోట కొత్త రోడ్లు వేయాలని కోరామని వివరించారు. అల్లిపురం ప్రాంతంలో టిడ్కో నివాసల ప్రాంతంలో చెట్లు విపరీతంగా పెరిగి పోవడంతో పాములు ఎక్కువగా తిరుగుతున్నాయని, వాటర్ ట్యాంక్ వద్ద పంపు ఆపరేటర్ని నియమించాలని, అలాగే రోబో మిషన్ పెట్టి శుభ్రపరచాలని అధికారుల దృష్టికి వినతిపత్రం ద్వారా పేర్కొన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పావు జెన్నీ చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, జనసేన జిల్లా ఆఫీస్ ఇంచార్జి జమీర్, కాకు మురళి, పవన్ యాదవ్, ఖరీం, మహేష్, తదితరులు పాల్గొన్నారు .



## ఎఎస్‌ఆర్‌లో మినీ జాబ్‌మేళా

**ఆత్మకూరు, జనవరి27, ప్రభాతవార్త:** ఆత్మకూరులో ఆనం సంజీవరెడ్డి డిగ్రీ కళాశాలలో ఫస్ట్ సోర్స్ ప్రముఖ కంపెనీ ప్రతినిధులు సోమవారం నిర్వహించిన మినీ జాబ్ మేళాలో కళాశాలకు చెందిన 16మంది విద్యార్థులు ఉద్యోగాలను పొందారని కళాశాల కరస్పాండెంట్ ఎం.సుబ్బారెడ్డి తెలిపారు. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఉద్యోగ సెలక్షన్ కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల ప్రిన్స్‌పాల్ ఎ.శ్రీనివాసులురెడ్డి , డైరెక్టర్ డి.ప్రసాద్‌లు అభినందించారు. ఈకార్యక్రమంలో ఫస్ట్ సోర్స్ కంపెనీ హెచ్‌ఆర్ సుమిత్, అనిల్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎ.రామ్మోహన్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉదయగిరి పంచాయతీ బస్టాండ్‌లో ఒకరు మృతి

**ఉదయగిరి, జనవరి 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి పంచాయతీ బస్టాండ్‌లోని ప్రయాణికుల వసతి గృహంలో కారంగుల వెంకటయ్య(80) మృతి చెందారు. ఆయన సొంతూరు సీతారాంపురం మండలం బసినేనిపల్లి గ్రామం ఆయన కొంత కాలం నుండి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నట్లు ఆయన భార్య వాపోయారు. బద్వేలులో ఉన్న తన కొడుకు వద్దకు వెళ్లి వైద్యం చేయించుకుని ఉదయగిరికి గత రాత్రి వచ్చినట్లు ఆమె తెలిపింది. ఈ క్రమంలో తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన పార్థివ దేహం వద్ద బంధువులు రోధించారు.



## టీడీపీ మండల బీసీ నాయకుడు మట్ల లక్ష్మయ్య ఆవేదన

**ఉదయగిరి, జనవరి 27, ప్రభాతవార్త :** టీడీపీ మండల బీసీ నాయకుడు మట్ల లక్ష్మయ్య ఆవేదన సోమవారం స్థానిక పంచాయతీ రాజ్ కార్యాలయం ఆవరణంలో నిరసన తెలిపి ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వం మంజూరు చేసిన సిమెంట్ రోడ్లు టీడీపీ కార్యకర్తలు కాకుండా వైసీపీ మద్దతుదారులకు కేటాయించడం ఎంత వరకు సబమని ఆవేదన వ్యక్తపరిచారు. తెలుగుదేశం పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలను వదిలి దళారీ వ్యవస్థ అయినా వైసీపీ నాయకులకు వచ్చిన అభివృద్ధి పనులను అప్పచెప్పడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మన ఫౌండేషన్ అధినేత టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను గుర్తించి న్యాయం చేయాలని కోరారు. అధికారులు కూడా వారికే వంత పలకడం విడ్డూరంగా ఉందని అలాంటి అధికారులపై శాసనసభ్యులు ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని టీడీపీని టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు.

## బాలాజీ నగర్‌కు రూ.5లక్షల సీసీ రోడ్డు మంజూరు

**ఉదయగిరి, జనవరి 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని బాలాజీ నగర్‌లో ఐదు లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు మంజూరైనట్లు పంచాయతీ రాజ్ శ్రీనివాసరాజు తెలిపారు. సోమవారం ఇందుకు సంబంధించి పిండి మిల్లు నుంచి సీపీఎం కార్యాలయం వరకు మధ్యలో నీరు నిల్వ ఉండే ప్రాంతం గుర్తించి రోడ్డు ఏర్పాటుకు కొలతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణం పనులు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపడుతున్నట్లు తెలిపారు.



## దళితవాడ పాఠశాలకు సామాగ్రి అందజేత

**ఉదయగిరి, జనవరి 27, ప్రభాతవార్త :** ఉదయగిరి ఎంపీడీఓ ఆఫీసు సమీపంలో ఉన్న ఎంపీపీ దళితవాడ పాఠశాల విద్యార్థులకు పంచాయతీ రాజ్ డీఈఈ మణికుమార్ విద్యా సామా గ్రిని అందజేసినట్లు హెడ్ మాస్టర్ షబ్బీర్ తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లోని అన్ని తరగతుల విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు పెన్నులను అందజేశారు. ఉపాధ్యాయులు రామ కృష్ణారెడ్డి, ఐఈఆర్పీలు శివనందిని, సుభాష్ చంద్రబోస్ ఉన్నారు.



## బీజేపీ నూతన అధ్యక్షుడిగా మోటపోతుల చెన్నయ్య

**ఉదయగిరి, జనవరి 27, ప్రభాతవార్త :** మండల బీజేపీ నూతన మండల అధ్య క్షుడిగా మోటపోతుల చెన్నయ్యను ని య మిస్తూ బీజేపీ పార్టీ ఎన్నికల అధికారి పి.హ నుమారెడ్డి తీర్మాణం చేశారు. క్రియా శీలక సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నిక లలో మెజార్టీ సభ్యులు మొగ్గు చూపిన మోటుపోతుల చెన్నయ్యను మండల అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయిలో కమిటీలను నియమించేందుకు సాయి శక్తుల కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవల రోశయ్య ఆధ్వర్యంలో జరిగినట్లు ఎన్నిక క్రియాశీలంగా జరిగినట్లు బీజేపీ పార్టీ వర్గాలు తెలిపారు. డి.వెంకటేశ్వర్లు దుర్గయ్య, సలోమి, షేక్ మస్తాన్, సీహెచ్ రత్నం కుమారి, రమణయ్య, రవికుమార్, జాసన్, షాజహాన్, సుదర్శన్ కార్తీక్, చెన్నయ్య, హరి పాల్గొన్నారు.



## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కోవూరు, జనవరి 27ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు పంచాయతీలో సోమవారం పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కోవూరు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కబుష్ణమౌర్య ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ శిబిరాలను పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరాల్లో పాడి పశువులు, మేకలు, గొర్రెలు, ఇతర మూగ జీవాల కోసం ప్రభుత్వం ఈ శిబిరాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో సూడి నిర్ధారణ పరీక్షలు గర్భకోశ వ్యాధులకు సంబంధించిన పరీక్షలను పశు వైద్యులు చేపట్టడమే కాకుండా దూడలకు, పశువులకు నట్టల నివారణ మందును వేయడం జరుగుతుందన్నారు. అనంతరం పాడి రైతులకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లేగుంటపాడు పశు వైద్యులు ప్రీతి సాల్మన్, పశు సహాయకులు, పాడి రైతులు ఉన్నారు. .



## రొయ్యల మేత తయారీ కేంద్రంలో అగ్ని ప్రమాదం



**కోవూరు, జనవరి 27ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న రొయ్యల మేత తయారీ కేంద్రంలో సోమవారం ఉదయం ఒక్కసారిగా అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు చుట్టుపక్కల వ్యాపించకుండా నీటితో వాటిని ఆపే ప్రయత్నాన్ని చేపట్టారు. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాకపోవడం గమనార్హం. దీనికి సంబంధించి కారణాలు బయటకు రాకపోవడం గమనార్హం.

## సమాజాభివృద్ధిలో చదువే కీలకం



**కోవూరు, జనవరి 27ప్రభాతవార్త :** సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే చదువే ప్రధాన ఆయుధమని, ప్రతి బాలిక తప్పనిసరిగా చదువుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక సూచించారు. కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మలదిబ్బలో గ్రామ స్థాయిలో కిశోరి వికాసం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబం అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే ఆడపిల్ల తప్పనిసరిగా చదువుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా ఆడపిల్లల పట్ల లింగ వివక్షత చూపరాదన్నారు. ఈ సందర్భంగా కిశోరి బాలికలకు ఉన్న చట్టాలు, హక్కులు, బాధ్యతలపై వివరించి వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, కిశోరి బాలికలు ఉన్నారు.

## వేగం కన్నా.. ప్రాణం మిన్న



**కోవూరు, జనవరి 27ప్రభాతవార్త :** వాహనం నడిపే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని , వేగం కన్నా ప్రాణమే మిన్న అనే సూక్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ట్రాఫిక్ మాసోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహిళలకు హెల్మెట్‌లు ధరించి వాహనం నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి స్థానిక పోలీస్‌స్టేషన్ ప్రాంగణం నుంచి బజార్ సెంటర్ వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న రోడునడ ప్రమాదాల్లో వాహనం నడిపేవారు హెల్మెట్ ధరించని కారణంగా తీవ్రగాయాల పాలై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వాహనం నడిపేవారు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ విధిగా హెల్మెట్ ధరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఎక్కువ ప్రమాదాల్లో తలకు తీవ్రగాయాల కారణంగానే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు. అనంతనం స్థానిక బజార్ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సత్యనారాయణ, మహిళా పోలీసులు, పోలీసులు ఉన్నారు.

## "సూర్య ఘర్ బిజిలి యోజన" పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : కమిషనర్ సూర్యతేజ

**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 27, ప్రభాతవార్త :** సోలార్ విద్యుత్ వినియోగంపై ప్రజలందరూ అవగాహన పెంచుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్య ఘర్ బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలియజేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన ద్వారా వివరాలను తెలియజేస్తూ సూర్య ఘర్ పథకం ప్రయోజనాలు ప్రజలలోకి అధికారులు మరియు సిబ్బంది తీసుకెళ్లాలని సూచించారు. త్వరలో సోలార్ విద్యుత్ పై పూర్తి స్థాయిలో అవగాహనా కల్పించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు నగరములో పెద్ద ఎత్తున కస్తూర్బా కళాక్షేత్రంలో ఎక్స్ పో కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని, సామాన్య ప్రజలకు కరెంటు బిల్లు తగ్గించుకోడానికి సోలార్ సూర్యఘర్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఒక కిలో వాట్ విద్యుత్ ఉత్పత్తి సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని అందులో 30% సబ్సిడీ లభిస్తుందని వివరించారు. మిగిలిన మొత్తంలో 90 శాతానికి బ్యాంకు ఋణసదుపాయము ఇస్తుందని తెలియజేశారు. రాబోతున్న వేసవిలో వినియోగదారులకు మెరుగైన విద్యుత్ ఇవ్వడానికి ఈ సోలార్ విద్యుత్ ఎంతో అవసరమని తెలియజేశారు. సోలార్ పలకలు ఇంటి పై ఏర్పాటు చేసుకున్నందు వల్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు ఇళ్లు కూడా చల్లగా ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం బయట మార్కెట్లో యూనిట్ ధర ఎక్కువ రేటుతో కొని వినియోగదారులకు ఇస్తున్నామని, అదే సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేసుకుంటే ఇంటికి సరిపడా విద్యుత్ ను వాడుకుని మిగిలింది గ్రిడ్ కు పంపించవచ్చని తెలిపారు. నెల్లూరు నగరంలో 7వేల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలను గుర్తించి 140 కోట్ల రూపాయలతో ప్రభుత్వం వారి ఇళ్లకు ఉచితంగా సోలార్ విద్యుత్ పలకలను బిగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని కమిషనర్ వివరించారు. 25 సంవత్సరాల గ్యారంటీతో ఈ సోలార్ ప్యానెల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఐదు సంవత్సరాలలో మీరు పెట్టే పెట్టుబడి మీకు పూర్తిగా వస్తుందని మిగిలిన 20 సంవత్సరాలు విద్యుత్తును ఉచితంగా వాడుకోవచ్చు అని తెలిపారు. సోలార్ విద్యుత్తు ప్రయోజనాల నిజ నిర్ధారణ కోసం పొదలకూరు రోడ్డు లోని సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకున్న వినియోగదారుని ఇంటికి విద్యుత్ యస్.ఈ. విజయన్, నగరపాలక సంస్థ యస్.ఈ. రామ్మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కలిసి వెళ్లి వారిని సోలార్ విద్యుత్ వినియోగంపై ఎటువంటి లాభాలు వస్తున్నాయి అని స్వయంగా విచారించామని కమిషనర్ తెలిపారు. సోలార్ విద్యుత్ వినియోగదారుడు మాట్లాడుతూ "మునుపు మాకు సుమారుగా 1500 నుండి 2200 వరకు బిల్లు వచ్చేదని, సోలార్ వల్ల ఇప్పుడు కేవలం 150 రూపాయలు వస్తుంది " అని తెలిపారని కమిషనర్ వెల్లడించారు.

## బుచ్చి పట్టణాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ



**బుచ్చి జనవరి 27 ప్రభాతవార్త :** కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో మౌళిక సదుపాయాలు కల్పించనున్నట్లు చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ తెలిపారు. గ్రీవెన్స్‌డే సందర్భంగా బుచ్చి మున్సిపల్ పరిధిలోని 1వ,15వ వార్డు ప్రజలు రోడ్లు మరయు డ్రైనేజి కాలువలకు సంబందించి ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. బుచ్చి పట్టణ మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధన్యత ఇస్తామన్నారు. పట్టణ పరిధిలోని రోడ్డు డ్రైన్ నిర్మాణాలు అతి త్వరలోనే చెపడతామని హామి ఇచ్చారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిధులతో బుచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

## నందీశ్వరుని ప్రత్యేకాభిషేకాలు



**సంగం జనవరి 27 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సంగంలోని శివాలయంలో నందీశ్వరుడికి ప్రత్యేకాభిషేకాలు జరిగాయి. స్వామి వారికి పాలభిషేకం,పలు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. వేద మంత్రోచ్ఛరణ నడమ, మంగళవాయిద్యాలతో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు.స్వామి వారికి పంచామృ తాభిషేకం కూడా నిర్వహించారు.ఈ అభిషేకాలను తిలకించేందుకు మహిళలు పెద్దఎత్తున పాల్గోన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## మహిళలతో రోడ్డు భద్రతపై స్కూటర్ ర్యాలీ



**సంగం జనవరి 27 ప్రభాతవార్త :** సంగంలో మహిళలు హెల్మెట్లు దరించి రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ర్యాలీని నిర్వహించారు. సంగం ఎస్ఐ రాజేష్ నేతృత్వంలో ఈ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు హెల్మెట్ ధరించి స్కూటీలతో భారీ ఎత్తున ర్యాలీని నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని నినాదాలు చేస్తు ఈరోడ్డు వారోత్సవ ర్యాలీని నిర్వహించారు.

## విచారణ జరిపి చట్టపరమైన చర్యలు



**నెల్లూరు క్రైం, జనవరి 27, ప్రభాతవార్త:** విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. నెల్లూరు జిల్లా యస్‌పి జి. కృష్ణ కాంత్ సోమవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పంది ంచి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా యస్.పి. మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 80 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో టౌన్ డిఎస్పి సింధు ప్రియ, మహిళా స్టేషన్ డిఎస్పి రామారావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌బి - 2 సిఐ శ్రీనివాసరెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా అగర సుబ్రహ్మణ్యం ఆచారి



**నెల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త - కలెక్టరేట్ :** జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షుడిగా అగర సుబ్రహ్మణ్యం ఆచారిని నియమించారు. నెల్లూరు నగరంలోని స్థానిక కుక్కలగుంటలో నెల్లూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం ఆచారి మాట్లాడుతూ విజయవాడలో రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర సదస్సు నందు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో కల 563 /73 రిజిస్టర్ నెంబర్ ను తిరిగి కోర్టు ద్వారా సాధించడం జరిగిందన్నారు. తదనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆర్కాట్ కుమార్ ఆచారి, జిల్లా అధ్యక్షులు అగర సుబ్రహ్మణ్యం ఆచారి, గౌరవ అధ్యక్షులు అల్లంపాటి వెంకట రమణాచారి, నగర అధ్యక్షులు చలక చర్ల పిచ్చయ్యచారి, జిల్లా ఉపాధ్యక్షులు శేషయ్యచారి, యువజన కార్యదర్శి వీరాచారి, జిల్లా యువజన అధ్యక్షులు సుమన్ లను ఎన్నుకున్నట్లు తెలియజేశారు. గతంలో గల కార్యవర్గాన్ని రద్దు చేసినట్లు ఇకమీదట జిల్లాలోని ప్రతి కార్యక్రమాన్ని ఈ కార్యవర్గం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణ జన జరిపిన తర్వాత దామాషా ప్రకారం ఎమ్మెల్యే సీట్లు నామినేటెడ్ పదవులు కేటాయించాలని, చేతివృత్తుల వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.

## విట్స్ అధ్యాపకులు భక్తవత్సలకు డాక్టరేట్ ప్రధానం



**కావలిరూరల్, జనవరి27 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని విట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగాధిపతిగా పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ ఆత్మకూరు భక్తవత్సలకు జెఎన్‌టియు హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఎలక్ట్రికల్స్ విభాగంలో వాడే మోటారు పనితీరు మెరుగుపరుచుటకు చేసిన రీసెర్చ్ అంశమైన "అడ్వాన్స్‌డ్ ఆక్టివ్ ఫిల్టర్స్ ఫర్ కామన్‌మోడ్ ఓల్టేజ్, ఆప్టిమైజ్ ది ఫిల్టర్‌సైజ్ ఫర్ ఇండక్షన్ మోటార్ వెహిక్యూలర్ డ్రైవ్స్"కు గాను డాక్టరేట్‌ను ప్రధానం చేయడం జరిగింది. జెఎన్‌టియు హైదరాబాద్‌లోని ఇఇఇ విభాగంనకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ యస్.తారక కళ్యాణి, విఎన్‌ఆర్ విజెఐలకు చెందిన అకడమిక్‌డీన్‌ప్రొఫెసర్ ఆఫ్ ఇఇఇ డాక్టర్ కె.అనూరాధ మార్గదర్శకులుగా వ్యవహరించడం జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంకు చెందిన ఇఇఇ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ జి.మల్లేశం పరీక్షించి ధృవీకరించడం జరిగింది. ఈ సందర్భంగా విట్స్ కళాశాలలో సోమవారం జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధరకుమార్‌రెడ్డి, అకడమిక్ డైరక్టర్ డాక్టర్ దొడ్ల ప్రత్యూషరెడ్డి, అకడమిక్ ఇన్‌చార్జి డాక్టర్ దొడ్ల లిఖిత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ యన్. శేషయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వివియస్ సునీల్‌కుమార్, శ్రీనాథ్‌రెడ్డి, తోటి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని డాక్టర్ భక్తవత్సలకు అభినందనలు తెలియచేశారు.

## ఇష్టారాజ్యంగా కంప్యూటర్ ఆపరేటర్లు తీరు..

### - మారని ఆన్లైన్, వ్యవస్థ తీరు... - ప్రింటింగ్ విషయాల్లో కేర్ లెస్

### - మహిళలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుకు నిర్లక్ష్యం



**నెల్లూరు, జనవరి 27, ప్రభాత వార్త కలెక్టరేట్ :** నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆన్లైన్ చేసే తీరులో ఔట్ , సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్లు మొండి వైఖరి చూపిస్తున్నారని సోమవారం వచ్చే అర్జీదారులు తీవ్ర,అసంతృప్తి వ్యక్తంచేస్తు న్నారు.ఉదయాన్నే వచ్చి తమ సమస్యలు ఉన్నత అధికారులకు చెప్పుకోవాలని జిల్లా నలుమూలల నుండి వచ్చి క్యూ లైన్ లో నిలబడితే క్యూలో ఉన్న వాళ్ళని వదిలేసి మూడో వ్యక్తులు నేరుగా కంప్యూటర్ ఆపరేటర్లకు వద్దకు వెళ్లి వాళ్ళవి ఆన్లైన్లో ఎక్కించి ఇవ్వాలని చెప్పడంతో అక్కడున్న ఆపరేటర్లు క్యూ లైన్లో పట్టించుకోకుండా వాళ్లకి ఆన్లైన్ చేయిస్తున్నారని ప్రజల మండిపడ్డారు, 6 కౌంటర్లు ఉండగా , ఆరుగురు కంప్యూటర్ ఆపరేటర్లు 6 మంది హెల్పర్లు ఉండి కూడా ఆన్లైన్లో నిర్లక్ష్యం వ్యక్తం చేస్తున్నారు ఒక అర్జీ దారుడు రెవెన్యూ విషయంపై ఆన్లైన్ చేసి పేపరు ప్రింట్ ఇవ్వగా నామ మాత్రంగా వచ్చిన ప్రింట్‌ని అజీదారుడుకిచ్చి ఇలాగే వచ్చిందని లోపలికి తీసుకువెళ్లాలని కంప్యూటర్ ఆపరేటర్ ఇచ్చి పంపించేశారు. ప్రింట్ కలెక్టరేట్ ఏవో, విజయ కుమార్ దృష్టికి వెళ్ళగా , ప్రింట్ ఎవరు తీసారు అని కంప్యూటర్ ఆపరేటర్లని ఏవో అడగగా ప్రింటర్ పనితీరులో లోపమని వత్తాసు పలికారు. ఈ నిర్లక్ష్య వైఖరిని వెంటనే ఉన్నతి అధికారులు చర్యలు తీసుకొని మున్ముందు ఇలాంటి జరక్కుండా చూడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. మహిళలకు ప్రత్యేక కౌంటరు ఇవ్వాలని అందరితోపాటు వెళితే మహిళలకు చాలా ఇబ్బందిగా ఉందని మహిళలు తెలిపారు.

## విధి నిర్వహణలో అంకితభావమే గణతంత్ర అవార్డు



**కోవూరు,జనవరి 27ప్రభాతవార్త :** ట్రాన్స్‌కో శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పనిచేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను వినియోగదారులకు అందజేయడంలో పలు సూచనలు , సలహాలు ఇవ్వడమే కాకుండా కోవూరు సబ్ డివిజన్ పరిధిలో అనేక విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టి విద్యుత్ శాఖలో ఉన్నతాధికారుల మన్ననలు కూడా ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. రమేష్‌చౌదరి పొందారు. ఈ మేరకు గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతులమీదుగా గణతంత్ర అవార్డు స్వీకరించారు. ఇటీవల కాలంలో కోవూరు ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలో అనేక గ్రామాల్లో సైతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సూర్యఘర్ పథకంపై విద్యుత్ వినియోగదారుల్లో అవగాహన కల్పించి దానిపై వారు మొగ్గు చూపేలా చర్యలు చూపడంలో రమేష్ చౌదరి కీలకపాత్ర పోషించారు. అటువంటి వ్యక్తికి గణతంత్ర అవార్డు రావడం పట్ల ట్రాన్స్‌కో శాఖలో పనిచేస్తున్న డీఈలు,ఏఈలు,విద్యుత్ సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారు.

హార్దిక శుభాకాంక్షలు



విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకుగాను కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సి.డి.పి.ఓ
శ్రీ పి.జ్యోతి గారు
గణతంత్ర దినోత్సవము సందర్భముగా జిల్లా కలెక్టర్ శ్రీ ఓ.ఆనంద్ గారి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న శుభ సందర్భముగా వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
కోవూరు ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్ట్ - సూపర్‌వైజర్స్
ఎ.రాధిక పి.ప్రసన్న ఎ.ప్రమీల
వి.శకుంతల కె.ఉమలు వి.పద్మావతి
ఎస్.నిర్మల టి.నాగభూషణమ్మ పి.సుమిత్ర బి.రమణి
ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్ట్ కార్యాలయం - కోవూరు

## ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**దగదర్తి, జనవరి 27, ప్రభాతవార్త :** దగదర్తి మండలం నారాయణపురం గ్రామంలో ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఎన్నో సంవత్సరాల నుంచి బస్సు లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తుల కోరికను తీర్చిన ఎమ్మెల్యే కావలి నుంచి దగదర్తి మండలం నారాయణపురం అనంతరం దామవరం మీదుగా నెల్లూరుకి వెళ్లే ఆర్టీసీ బస్సును సోమవారం కొబ్బరి కాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బస్సు ఎక్కి టికెట్ తీసుకొని కార్యకర్తలు, గ్రామస్తులతో కలిసి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంవత్సరాల నుంచి బస్సు లేక ఇబ్బంది పడుతున్న మారుమూల గ్రామాలకు సైతం బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని దీన్ని ప్రజలు విద్యార్థులు రైతులు సద్వినియోగం చేసకొని ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## రెండేళ్లు పూర్తి చేసుకున్న యువగళం పాదయాత్ర



**నెల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం రెండు ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమా నికి నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివా సులురెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, నెల్లూరు నగర ఇన్‌ఛార్జ్ మామిడాల మధు, కువ్వారపు బాలాజీ, మహిళా నాయకురాలు కప్పిర రేవతి, పిట్టి సత్య నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, చేచర్ల వెంకటేశ్వర్లురెడ్డి, రూప్ కుమార్ యాదవులు మాట్లాడుతూ టీడీపీ నేత నారా లోకేష్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువగళం పేరుతో పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నేడు పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలతో సంబరాలు నిర్వహించామన్నారు. ఆయన పాదయాత్ర నెల్లూరు జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారన్నారు. వైసీపీ రాక్షస పాలనపై పోరాడిన టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టిన ఎంతో మందిని ఇబ్బందులకు గురి చేశారన్నారు. వారందరికి నారా లోకేష్ అండగా నిలిచారన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపు మేరకు యువకులకు సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే ఆరు కోట్ల లక్షల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి ఎలాంటి పెట్టుబడులు తేకపోగా రాష్ట్ర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ సూచనల మేరకు టీడీపీ కార్యాలయంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని సంబరాలు చేసుకున్నారన్నారు.

## ఉత్తమ విద్యాధికారి అవార్డు అందుకున్న భాస్కర్



**దగదర్తి, జనవరి 27, ప్రభాతవార్త :** దగదర్తి మండల విద్యాధికారి భాస్కర్ విధినిర్వహణలో విశిష్ట సేవలు అందించినందుకు గాను ఉత్తమ విద్యాధికారిగా అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా తీసుకున్నందుకు గాను ఎంతో సంతోషంగా ఉందని భాస్కర్ చెప్పారు. ఆయనకు అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని మండల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక




**నెల్లూరు,జనవరి27 ప్రభాతవార్త-విద్య :** విజయవాడలోని మాచవరం సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 44వ ఎన్‌టిపిసి జూనియర్స్ ఆర్చరీ చాంఫియన్ షిప్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడకారులు సత్తా చాటి ఐదు పతకాలను సొంతం చేసుకున్నారు. బాలరు రికర్ వ్రౌండ్ విభాగంలో కె.తరు ణీష్ ప్రధమస్దానం సాధించి బంగారు పతాకన్నా కైవశం చేసుకోగా, ఆర్. సాయి మౌర య సిల్వర్ మెడల్‌ని సాధించారు. ఇండియన్ రౌండ్‌లో జి.వెంకటోలకేష్ ప్రధమస్దానాన్ని సాధించి బంగారు పతకాన్ని కైవశం చేసుకోగా ఏ.సాత్విక్ బ్రాంజ్‌మెడల్ సొంతం చేసుకున్నారు. బాలికల ఇండియన్ రౌండ్ విభాగంలో వై.దిత్యాచండిక 3వ స్దానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ ని సాధించింది ఉత్తమ ప్రతిభ కనపరిచారు. పతకాలు గెలిచిన జిల్లా క్రీడాకారులు ఫిబ్రవరి10నుండి 17 వరకు వెస్ట్‌బెంగాల్‌లోని బోల్ పూర్‌లో నిర్వహించే 44వ ఎన్‌టిపిసి జాతీయస్దాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్బంగా జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీహర్ష, పావురాల వేణులు మాట్లాడుతు జిల్లా క్రీడాకారులు జాతీయస్దాయి పోటీలకు ఎంపిక కావటం సంతోషంగా ఉందని, జాతీయస్దాయలో కూడా వీరు రాణించాలని కోరారు. అలాగే కోచ్ శివశంకర్,భరద్వాజ్, హారతీలను వారు అభినందించారు.

## వీఎస్‌యూలో ఇంటర్ కాలేజి యేట్ పురుషుల క్రీడల టోర్నమెంట్ ప్రారంభం



**వెంకటాచలం,జనవరి 27,ప్రభాతవార్త:** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ఇంటర్‌కాలేజియేట్ పురుషుల క్రీడల టోర్నమెంట్‌ను వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "క్రీడలు విద్యార్థుల శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా, మానసిక ఉత్తేజానికి కూడా కీలకమైనవి. సమగ్ర వికాసానికి క్రీడలు చాలా అవసరం. విద్యార్థులు క్రీడల ద్వారా ఏకాగ్రత, సహనం, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి అన్ని విధాల మద్దతు అందించడం మన విశ్వవిద్యాలయం ధ్యేయం." అని పేర్కొన్నారు. "క్రీడలు ఆరోగ్యకరమైన పోటీ భావనను ప్రోత్సహిస్తాయి. అవి నాయకత్వ లక్షణాలు, శ్రమ, మరియు ఆత్మవి శ్వాసాన్ని పెంపొందిస్తాయి. ఈ టోర్నమెంట్ విద్యార్థులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు అద్భుతమైన వేదికగా నిలుస్తుంది" అని అన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనే ప్రతి బృందానికి శుభాకాంక్షలు తెలియజేసి, "క్రీడాస్ఫూర్తితో పోటీ పడండి, విజయం సాధించాలనే పట్టుదలతో ముందుకు సాగండి" అని సూచించారు.స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ సి.హెచ్. వెంకటరాయులు మాట్లాడుతూ, "క్రీడలు విద్యార్థుల జీవితంలో మరుపురాని అనుభవాలను అందిస్తాయి. అవి శ్రమ, ఆత్మవిశ్వాసం, మరియు క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా, అనేక విలువైన పాఠాలను నేర్పుతాయి. ఈ టోర్నమెంట్ విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీభావనను పెంపొందించడంలో ఎంతో ముఖ్యమైనది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రతిభను ప్రదర్శించండి." అని అన్నారు..టోర్నమెంట్ నిర్వాహకులు డాక్టర్ పి. నారాయణరాజు, విశ్వవిద్యాలయ పిడి డాక్టర్ ఏ. ప్రవీణ్ కుమార్, 13 కళాశాలల కోచ్‌లు పిడీలు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్‌కు అభినందనలు



**సైదాపురం, జనవరి 27, ప్రభాతవార్త :** సైదాపురం మండలంలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు ఉత్తమ అధికారిగా ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్‌కు ప్రశంసా పురస్కారం లభించింది. ఆదివారం నెల్లూరులోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ ఉత్తమ అధికారిగా అవార్డును అందుకున్నారు. దీంతో సోమవారం స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు, గౌరవ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సహకారం వలనే ఈ అవార్డు రావడం జరిగిందని వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి మురళీకృష్ణ, ఏపీవో చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యునికి గణతంత్ర అవార్డు



**కోవూరు,జనవరి 27ప్రభాతవార్త :** కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధి నిర్వహణలో అంకితభావం చూపుతూ సకాలంలో ఈ వ్యాధి సోకిన రోగులకు మందులు పంపిణీ చేసి విధుల పట్ల ఆయన చూపిన అంకితభావానికి జిల్లా స్థాయిలో గణతంత్ర అవార్డు వచ్చింది. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆయుర్వేద వైద్యులుగా పనిచేస్తున్న డాక్టర్ గంగాధర్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా గణతంత్ర అవార్డు స్వీకరించారు. ఇటీవల కాలంలో ఆయన కోవూరు , కొడవలూరు, బుచ్చి మండలాల్లో ఆయుర్వేద వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజల్లో ఆయుర్వేదం పట్ల మరింత అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకున్నారు. ఆయుర్వేదంలో అనేక మొండి రోగాలను సైతం నయం చేసే మందులు కూడా ఉన్నాయని ప్రజలకు వివరించేలా దృష్టి పెట్టడంలో ఆయన సఫలీకృతులయ్యారు. డాక్టర్ గంగాధర్‌కు గణతంత్ర అవార్డు రావడం పట్ల సహచర వైద్యులు, స్నేహితులు, బంధుమిత్రులు, సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి



**కోవూరు,జనవరి 27ప్రభాతవార్త :** సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సంబంధిత వైద్యులు మెరుగైన సేవలు అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా క్షయ, టీబీ, ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆయన ఆస్పత్రి వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లెప్రసీ సర్వే జిల్లా వ్యాప్తంగా జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆస్పత్రికి వచ్చే రోగులను దృష్టిలో పెట్టుకుని తప్పనిసరిగా వారిలో రోగ నిరోధక శక్తి తగ్గినట్లు గుర్తిస్తే అటువంటి వారికి తప్పనిసరిగా గళ్ల పరీక్ష చేయించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం టీబీ పాజిటివ్ వచ్చిన వారికి ఆరు నెలల పాటు ప్రభుత్వం రూ. 500 లను వారి వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎవరికైనా స్పర్శ లేని మచ్చలు ఉంటే అటువంటి వారి వివరాలు కూడా గుర్తించి ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించేలా వైద్యులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా టీబీ కేసులు 3550 వరకు ఉన్నాయని, గతంతో పోలిస్తే ఈ సంఖ్య ఘననీయంగా తగ్గుముఖం పడుతుందన్నారు. ఈ సమీక్షలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, వైద్యులు ఉన్నారు.

## పరిశ్రమల స్థాపనకు అనుకూలం ఏపీ



**నెల్లూరు, జనవరి 27 ప్రభాతవార్త-వైద్యం :** పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్ అన్ని విధాల అనుకూలంగా ఉంటుందని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు జిల్లా తెలుగుదేశ ంపార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఈ సందర్భంగా నాడు తెలుగు ప్రజలకు మొదటి సారి ఐటీని పరిచయం చేసి తెలుగువాడి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. నేడు మరో ఇన్నోవేషన్‌కు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఏఐ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో భేటీ అయ్యారు. అన్ని రాష్ట్రాల ప్రతినిధులు తమ రాష్ట్ర శ్రేయస్సుకై పోటీ పడ్డారు. కానీ చంద్రబాబు మాత్రం రాష్ట్రం కోసమే కాకుండా యావత్ దేశం తరుపునే దావోస్లో నాయకత్వం వహించారు. ప్రపంచంలోనే అత్యంత తలసరి ఆదాయం గల దేశాల్లో మన దేశాన్ని అగ్రగామిగా నిలపారని పిలుపునిచ్చారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి దావోస్ నడి వీధుల్లో సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ పడిన శ్రమ సత్ఫలితాలనిస్తున్నాయి. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్, టాటా చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజన్‌ను మెచ్చుకోవడం, రాష్ట్రంలో పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం చంద్రబాబు విజన్ 2047 విజయానిన సూచిస్తోందన్నారు. దావోస్లో పర్యటించిన నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కలిసినంత మంది పారిశ్రామిక వేత్తలను జగన్‌రెడ్డి జీవితంలో కలిసి ఉండదరని, ఐదేళ్లలో జగన్‌రెడ్డి తీసుకురాలేనన్ని పెట్టుబడులు ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే మనం సాధించామన్నారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి చంద్రబాబు కృషితో రాష్ట్రానికి వచ్చిన కంపనీలు, స్టార్టప్‌కంపెనీలను, లక్షల కోట్ల పెట్టుబడులను జగన్ రెడ్డి తరిమేశాడని మండిపడ్డారు. జే ట్యాక్స్ పారిశ్రామికవేత్తలను బెంబేలెత్తించి పారిశ్రామికాభివృద్ధిని గాలికి వదిలేశారని అన్నారు. 2019లో వైసీపీ వచ్చాక బ్రాండ్ ఏపీగా ఉన్న మన రాష్ట్రాన్ని బిల్డప్ ఏపీగా జగన్‌రెడ్డి మారిస్తూ తిరిగి సన్‌రైజ్ ఏపీగా నేడు చంద్రబాబు మార్చారని ఆయన వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి ఐదు లక్షల కోట్లకు పైగా పెట్టుబడులతో సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చి తమ కార్యకలాపాలు ప్రారంభించడంతో పాటు 40 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని అన్నారు. ఒక్క జూమ్ కాల్‌తోనే మిట్టల్ స్టీల్ కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి 1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని పేర్కొన్నారు. జనవరి 8న విశాఖపట్నంలో 2 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయడంలో నారా చంద్రబాబునాయుడు కృషి పెట్టుదల ఎంతో ఉందన్నారు. ఇంకా ప్రముఖ సంస్థలైన టీసీఎస్ బీపీసీఎల్ రిలయన్స్ గ్రీన్‌కో ఆర్సీఎల్ ఆర్ మెటల్ అండ్ నిప్పాన్ స్టీల్ పీపుల్ టెక్ వంటి అనేక పరిశ్రమలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టబోతున్నాయని